దాబాలో గంజాయి విక్రయం.. ఒకరి అరెస్టు

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 23 : మండలంలోని అర్గుల్ గ్రామ హైవే పక్కన ఉన్న చౌదరి రాజస్థాన్ దాబాలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాబా నిర్వహిస్తున్న రాజస్థాన్‌కు చెందిన అశోక్ అలియాస్ దల్లు.. గంజాయి విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. అశోక్ వద్ద 210 గ్రాముల గంజాయితోపాటు ఒక సెల్‌ఫోన్, 4 వేల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని డిచ్‌పల్లి సీఐ మల్లేశ్ కోరారు.

నేడు మగ్గం శిక్షణ ప్రారంభం

కోటగిరి, ఫిబ్రవరి 23 : మండలకేంద్రంలో అభయ వారి ఆధ్వర్యంలో 30 రోజుల పాటు 30 మంది మహిళలకు ఉచితంగా మగ్గం శిక్షణను శనివారం ప్రారంభించనున్నట్లు సంస్థ కో-అర్డినేటర్ రమేశ్‌బాబు తెలిపారు. కోటగిరిలోని జూనియర్ కళాశాల ఎదుట ఉన్న పాఠశాల భవనంలో ఉదయం 10 గంటలకు శిక్షణ శిబిరాన్ని తహసీల్దార్ సునీత ప్రారంభిస్తారని, ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

25న మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 23 : జిల్లాకేంద్రంలోని కోటగల్లీలో భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు నగర, పట్టణ పద్మశాలీ సంఘం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీస్వామి, ఈప్పకాయల హరిదాసుస్వామి, మంగి రాములు మహరాజ్, పిట్ల కృష్ణ మహరాజ్ హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 23 : పోక్సో కేసులో బెయిల్‌పై బయటికి వచ్చి కోర్టులో పేషీలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గంగాధర్ అనే యువకుడిపై త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. బెయిల్‌పై బయటికి వచ్చి కోర్టులో పేషీకి హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతుండంతో నాన్ బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు నగర సీఐ నరహరి పర్యవేక్షణలో, త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో గంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పోక్సో స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట శుక్రవారం హాజరుపర్చడంతో ఏడు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

రౌడీషీటర్‌కు నాలుగు రోజుల జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 23 : నగరంలోని వన్‌టౌన్ పరిధిలో ఉండే రౌడీషీటర్‌కు నబీకి నాలుగురోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ శుక్రవారం తీర్పు వెల్లడించారని ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. ఆన్‌లైన్‌లో మట్కా నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చగా.. జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

పేకాడిన వారికి రెండు రోజులు..

నగరంలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పాంగ్రా వాగు పక్కన పేకాడుతున్న ఐదుగురిని ఎస్సై సంజీవ్.. సిబ్బందితో కలిసి ఈ నెల 13న అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా నిందితులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రుద్రూర్, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్, జడ్పీటీసీ నారోజి గంగారాం శుక్రవారం భూమి పూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు.

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి జాతర

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలో బ్రహ్మంగారి గుట్టపై శనివారం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతర జరగనుంది. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. చుట్టుపక్కల మండలాల నుంచి నిజామాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి గ్రామాల నుంచి ప్రజలు ఈ జాతరకు హాజరవుతారు. వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, రథోత్సవం కన్నుల పండువగా నిర్వహిస్తారు. అన్నదానం చేస్తారు. బ్రహ్మంగారి గుట్టపై పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయం, సరస్వతీదేవీ, సిద్ధప్ప, నాగదేవత, పోలేరమ్మ ఆలయాలు ఉన్నాయి. ఆలయం దిగువన జంబి హనుమాన్, శ్రీరామాలయం, వాసవిమాత ఆలయాలు ఉన్నాయి. అడుగడుగునా ఆలయాలతో శ్రీగిరి క్షేత్రం ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్నది.

ముప్కాల్ దూలగుట్ట జాతర..

ముప్కాల్, ఫిబ్రవరి 23: ముప్కాల్ దూలగుట్ట వద్దగల శివశ్రీనివాస కల్యాణం, జాతర శనివారం నిర్వహించనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కనుగుంట లింగం శుక్రవారం తెలిపారు. ఉదయం శ్రీవారి కల్యాణం, మల్లన్న జాతర కొనసాగుతుందని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం చేస్తామని తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Bitla Naveen S/o.Bitla Shivaram,** Aged 32 Yrs, Occ:Business, R/o.H.No.3-5-171, Near Usha Mayuri Theatre, Kotagally, Nizamabad (Borrower/ property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.30 beign part of land comprised in Sy.Nos.317/ఎ3,317/ఎ1, 317/ఎ1, & 317/ఎ1 of Nadipally Village shivar admeasuring 226.66 Sq.Yds or 189.51 Sq.Mtrs situated at Nadipally Village of Dichpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Nadipally, under the jurisdiction of Regn.Sub Dist. Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No.5874/2022, Dtd. 01.06.2022 SRO Nizamabad Rural]

Bounded by: North: Plot No.31, **South:** Plot No.29, **East:** Plot No.17, **West:** 33'-0"wide road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
H.No.6-2-67, Subhash Nagar, Nizamabad.
Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Yethna Ganga Shekhar S/oYethna Gangadhar,** Aged 33 Yrs, Occ:Business, R/o H.No.3-13/5, Aloor Village, Aloor (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (5) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Open place (Dismantled House) bearing G.P No.10-112/14/A/9 (Part) admeasuring 309.00 Sq.Yds equal to 251.62 Sq.Mtrs situated at Aloor Village Aloor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Aloor, under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Sale No. 7447/2023 Dtd.05.12.2023 SRO Armoor].

Bounded by North :: G.P.Wide road **South** :: Open place of Ethina Ganga Mohan (Part) **East** :: 18'-0" Pro Own Road & Open place of Gopari Chinna Mallaiah **West** :: Open place of Kishan

Sd/- R.JAGADISHWER RAO, Advocate
H.No.6-2-67, Subhash Nagar, Nizamabad.
Cell: 9848094409

ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం

రుద్రూర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రూర్/ కోటగిరి/ ఖలీల్‌వాడి/మాక్లూర్, ఫిబ్రవరి 23 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు. రుద్రూర్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. చిన్నవయస్సులోనే రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, గోపాల్, రమేశ్, లక్ష్మణ్, పట్టెపు రాములు, రుద్రూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారాం, ఖాదర్, దస్తగిరి, మారుతి పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి లాస్య నందిత మృతికి సంతాపం ప్రకటించారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ కూచి సిద్ధు, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్‌కులకర్ణి, గురునాథ్, ఎంపీటీసీ ఫారూఖ్, జుబేర్, బాబూఖాన్, సాయిబాబా పాల్గొన్నారు. లాస్యనందిత అంత్యక్రియల్లో నిజామాబాద్ జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు దాదన్నగారి సందీప్‌కుమార్ ఉన్నారు.లాస్య నందిత మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె జీవితం... అర్ధాంతరంగా ముగిసిపోవడం బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మాక్లూర్ మండలం వల్లభాపూర్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. చిన్నతనంలో తన తండ్రి సాయన్నతో స్వగ్రామానికి వచ్చి వెళ్లేవారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న జడ్పీచైర్మన్ విఠల్‌రావు

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 23 : నగరంలోని సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని మేయర్ నీతూకిరణ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్పొరేటర్లు ప్రస్తావించిన సమస్యలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. పనుల పురోగతిపై చర్చించారు.

స్వదేశానికి చేరిన మృతదేహం

ఇందల్వాయి, ఫిబ్రవరి 23 : మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన విజయ్ (25) గల్ఫ్‌లో గుండెపోటుతో ఈనెల 18న మృతిచెందాడు. ఆయన మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరుకోగా.. అంత్యక్రియలు నిర్వహించారు. విజయ్‌కు చెల్లె, అక్క ఉన్నారని.. చెల్లె పెండ్లికి చేసిన అప్పు తీర్చేందుకు గల్ఫ్‌కు వెళ్లగా మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

రేపు ఉద్యోగమేళా

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 23 : నగరంలోని గుర్బాబాది రోడ్‌లో ఉన్న అక్షర్‌ధామ్ పాఠశాలలో ఈనెల 25న జెన్ ప్లాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు కోసం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా కొనసాగుతుందని, డిగ్రీ, పీజీ చేసిన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బేకరి ముసుగులో అక్రమ దందా

- లవర్స్‌కు క్యాబిన్స్ ఏర్పాటు చేసి గంటకు రూ.300 అద్దె వసూలు
- నిర్వాహకుడికి రెండు రోజుల జైలుశిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 23 : నగరంలోని సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బేకరీలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు మూడో టౌన్ పోలీసులు దాడిచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నవాతే జయంత్ కుమార్ అనే యువకుడు సుభాష్‌నగర్‌లో డ్రీమ్ డిసర్ట్ పేరుతో బేకరీని ఏర్పాటు చేశాడు. బేకరీలో ప్రేమికుల కోసం ప్రత్యేకంగా క్యాబిన్లను ఏర్పాటు చేశాడు. అక్కడికి వచ్చే జంటల కోసం క్యాబిన్స్‌ను గంటకు రూ.300 చొప్పున అద్దెకు ఇస్తూ నాలుగు నెలలుగా అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నాడు. ఎస్సై ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి బేకరీపై దాడి చేసి నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు. నిందితుడిని కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా.. రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్సై తెలిపారు.

అడవుల సంరక్షణకు కృషిచేయాలి

అడవుల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న బీట్ ఆఫీసర్లు

ఇందల్వాయి, ఫిబ్రవరి 23 : అడవుల సంరక్షణకు కృషిచేయాలని బీట్ ఆఫీసర్లు అన్నారు. మండలంలోని రాజన్న గండి కుంట వద్ద ఉపాధి హామీ కూలీలకు అడవుల సంరక్షణపై శుక్రవారం అవగాహన కల్పించారు. అడవికి నిప్పుపెట్టడం ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు పవన్, రాకేశ్, ప్రశాంత్, రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ జెగ్గ రాములు పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

చందూర్, ఫిబ్రవరి 23 : మండలకేంద్రంలోని శ్రీసాయి విద్యాలయంలో ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిత్యానందం, కార్యదర్శిగా అరుణ్‌కుమార్, ట్రెజరర్‌గా ఉప్పల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మామిడాల మోహన్, కాంతి గంగారెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

నిబంధనలకు విరుద్ధంగా విండోపాలకవర్గం ఎన్నిక

- డీసీఏవోకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

సిరికొండ, ఫిబ్రవరి 23 : సిరికొండ సొసైటీలో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు బకాయిలు ఉన్నవారిని చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు ఏడుగురు డైరెక్టర్లను ఎన్నుకొన్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు డీసీఏవో పాపయ్యకు శుక్రవారం ఫిర్యాదుచేశారు. గతంలో సొసైటీ లావాదేవీలపై విచారణ చేపట్టాలని డీసీవోకు విన్నవించినా ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలిపారు. పదవుల కోసం అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఫిర్యాదుచేసిన వారిలో నాయకులు తోట రాజన్న, రాజేందర్, మహేందర్, నర్సారెడ్డి, సంతోష్, మల్లేశ్ ఉన్నారు.

దేశం కోసం - ధర్మం కోసం నినాదంతో రాజ్యలక్ష్మి మాత 15 రాష్ట్రాల్లో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర శుక్రవారం నిజామాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకోగా... ఆమెకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు. 65 రోజులపాటు 21 వేల కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగి ఏప్రిల్ 18న ఢిల్లీకి చేరుకుంటుందని తెలిపారు. - వినాయక్‌నగర్, ఫిబ్రవరి 23

సంక్షిప్తంగా..

- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 23 : టీయూ పరిధిలో పీజీ మొదటి, ఇంటిగ్రేటెడ్ పీజీ ఏడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం నిర్వహించిన పరీక్షలకు 1911 మంది విద్యార్థులకు 1810 మంది హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్ తెలిపారు.
- ధర్పల్లి, ఫిబ్రవరి 23 : మండలంలోని దుబ్బాకలో నల్లగుట్ట నర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సాయంత్రం స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించి, కొండపైకి తీసుకెళ్లారు. శనివారం ప్రత్యేక పూజలు, అన్నదానం ఉంటుందని, భక్తులు హాజరుకావాలని కోరారు.
- సారంగాపూర్, ఫిబ్రవరి 23 : సారంగాపూర్‌లోని బీఈడీ కళాశాలలో 3వ సెమిస్టర్‌కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. కళాశాలను ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు.
- కోటగిరి, ఫిబ్రవరి23 : పోతంగల్ మండలంజల్లాపల్లిఫారానికి చెందిన హకీం.. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు, కుర్చీలు, టేబుళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. దాతను ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.
- జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 23 : మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఉన్న ఆనందగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మూడో రోజు శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం రథోత్సవం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.
- సారంగాపూర్, ఫిబ్రవరి 23 : రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి, శ్రీనగర్ గ్రామాల్లో ఉన్న నర్సరీలను ఎంపీడీవో మల్లేశ్ శుక్రవారం పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని, హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం జీపీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు.
- కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 23: మండలంలోని రాజరాజేశ్వరి నగర్‌లో హరిత హారం నర్సరీని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి23: మోర్తాడ్, దొన్కల్, శెట్‌పల్లి గ్రామాల్లో నర్సరీలను ఎంపీడీవో తిరుమల పరిశీలించారు. ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట కార్యదర్శి రామకృష్ణ ఉన్నారు.
- కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 23: మార్చి 4న మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లోలపు గౌతమీ సుమన్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీహెచ్.రాజశ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు అభివృద్ధి నివేదికలను ఈనెల 29లోగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి23: మోర్తాడ్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పద్మశాలీ కల్యాణ మండపంలో కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 50 మందిని ఆపరేషన్లకు రిఫర్ చేశారు. కంటి ఆపరేషన్లు నిజామాబాద్‌లో ఉచితంగా నిర్వహించనున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మనోహర్ తెలిపారు. ఎంపీటీసీ రాజ్‌పాల్, బోగ ఆనంద్, నిమ్మరాజన్న, గోపిడి సత్యనారాయణ, లింబాద్రి, శ్రీనివాస్, దడివె నవీన్ తదితరులు పాల్గొన్నారు.
- శక్కర్‌నగర్, ఫిబ్రవరి 23: నెలవారీ మరమ్మతుల్లో భాగంగా శనివారం (నేడు) పలు విద్యుత్ సబ్ స్టేషన్ల వారీగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ లక్ష్మణ్‌నాయక్ శుక్రవారం వెల్లడించారు. బోధన్ మండలంలోని పెగడపల్లి, కల్దుర్కి, చిన్న మావంది, ఏరాజ్‌పల్లి, ఊట్‌పల్లి, సంగం సబ్ స్టేషన్లలో, ఎడపల్లి మండలంలోని ఎడపల్లి, ఏఆర్పీ క్యాంప్, మంగళ్‌పాడ్, టానాకలాన్ సబ్ స్టేషన్లలో, రెంజల్ మండలంలోని రెంజల్, దండిగుట్ట, నీలా, తాడ్‌బిలోలీ సబ్ స్టేషన్ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేయననున్నట్లు తెలిపారు.
- మాక్లూర్, ఫిబ్రవరి 23: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో వినయ్ రెడ్డి ఫండ్‌లో భాగంగా మహిళా భవనం నుంచి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు పనులను రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి గంగాధర్‌గౌడ్ శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్, సెక్రటరీ అరుణ సత్యనారాయణ, జీబీ.గోవర్ధన్, భూమయ్య, గొల్ల భూమయ్య, లింగన్న, గంగానాయక్ పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి23: పట్టణంలో గర్ల్స్ ఎస్టీ హాస్టల్‌ను నిర్మించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం సిబ్బందికి ఎస్ఎఫ్ఐ నాయకుడు అభిషేక్ శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. బీసీ,ఎస్టీ హాస్టల్‌లో పరిమిత సీట్లు ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
- ముప్కాల్, ఫిబ్రవరి 23: నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాఫరుద్దీన్‌ను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మునీరుద్దీన్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.
- ముప్కాల్, ఫిబ్రవరి 23: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రివార్డు యాడ్స్‌లను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎస్సై భాస్కరాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేరుతో వాట్సాప్‌కు మేసేజ్ వస్తే వెంటనే డిలీట్ చేయాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



కమిషనర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 23: బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల విధుల్లో చేరిన వెంకటనారాయణను బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం సన్మానించారు. అనంతరం పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ దూప్‌సింగ్, అహ్మద్, నాయకులు పి.గంగాధర్ గౌడ్, తోకల గంగారెడ్డి, అశ్వాఖ్ అహ్మద్ పాల్గొన్నారు.

నెలకు రూ.పది వేలు సంపాదించే

భీమ్‌గల్, ఫిబ్రవరి 23: మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామస్థాయి వీవోఏలకు డీపీఎం నూకల శ్రీనివాస్ శుక్రవారం లఖ్‌పతి దీదీ అంశంపై శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళలకూ రుణం అందజేసి ఈ సంవత్సరం నెలకు రూ.10 వేల ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఎం సరోజిని, ఐకేపీ సీనియర్ సీసీ పురస్తు నరేశ్, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కావ్య, వీవోఏలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన జీపీ కార్యదర్శికి సన్మానం

రెంజల్, ఫిబ్రవరి 23: కందకుర్తి జీపీ కార్యదర్శిగా పనిచేసి కళ్యాపూర్‌కు బదిలీపై వెళ్లిన నవీన్‌ను శుక్రవారం మాజీ పాలకవర్గం, గ్రామస్థాయి అధికారులు సన్మానించారు. తాజా మాజీ సర్పంచ్ ఖలీంబేగ్, నీలా విండో చైర్మన్ ఇమ్రాన్‌బేగ్, ఎంపీటీసీ అసద్ బేగ్, మాజీ ఉప సర్పంచ్ యోగేశ్, కార్యదర్శి సతీశ్‌చంద్ర, హెచ్ఎంలు అబ్దుల్ కరీం, గంగాధర్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి23: పట్టణంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో డీఈవో దుర్గా ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. బడి బయ